# బయటకు రండి కొద్దిగా..

మై డియర్ ప్రజాకంటకులారా,

ఒక్కసారి ఇలారండి— మొజాయిక్ ఫ్లోర్ మీద పరచిన సుతిమెత్తని తివాచీ మీద నడవడం మానేసి .... గోతుల్తో .... వెళ్ళుకొచ్చిన ఎముకల్లా బయటకొచ్చిన కంకరతోనూ.... మీ పదవులు నిలబెటగల్గిన ప్రజావాహిని సంచరిస్తున్న ....ఈ మురికివాడల్లోకి....ఇరుకు కొంపల్లోకి-కారుమీదకాదు-కాలినడకను ఒక్కసారి ఇలారండి....

మీ భవంతుల్లో ఫ్లోరోసెంటుకాంతిలో తెల్లగా మెరిసే బొగ్గును సహితం ప్రేమించే మహామహులారా! పేదవాళ్ళ గుండెల్లో కిరసనాయిలు పోసుకుని నాలికతో దీపం వెలిగించుకుంటున్న ఈ అర్భకుల చీకటి జీవితాల్లోకి దగ్గరగా వచ్చి చూడండి....

మీరు కేకులే తింటారో.... మీ కుక్కలికి 'మైసూర్‌పాక్‌లే పెడతారోకాని .... మీ ఆధ్వర్యంలోనే సగానికి తక్కువైనా పంపిణీ జరుగుతున్నపురుగుల బియ్యాన్ని ఒక్కపూట తినడానికి అమూల్యమైన మీ కాలాన్ని కేటాయించండి....

మురికివాడల్ని నిర్మూలించాలని పథకాలు....ప్రణాళికలూ వేసిన ఓ మే లారా! మీరు కేటాయించిన 'ధనం' కె పుకు 'ఇంధనం'గా ఖర్చయిపోతూ సామాన్యుడి దుస్థుల్లో, సామాన్యు హృదయాన్ని ఒక్క క్షణం తగు కుని పరికించండి— యిపోయిన ఇంకా పిప్పిచేస్తేగాని. అంకెలు మీ "జమాఖర్చుల" జాబితాకు ఖర్చును మొత్తంలోంచి తగ్గించి.... స్వలాభాలు పోతాయనేస్వార్థం వ ....మీ పన్నులభారంతో కృంగిపో దౌర్భాగ్యుల బ్రతుకుల్లోకి ఓ చూపు ప్రసరండి.

ఇదిగో....ఈ ప్రక్కకు....

కొంచెం కష్టం అయినా శ్రమ దయచెయ్యండి —

అదిగో ....

ఆ మర్రిచెట్టుక్రింద....

కాకులు పొడిచేయగా ....

చీమలు తినివేయగా ....

దహనానికి నోచుకోని ఆశవం చూశారూ ....

రాచకొండ రంగనాథ శర్మ

రత్నాలరాసులకు గని అయిన భారత దేశంలో యాభయ్యేళ్ళుగా అడుక్కు తింటున్న వాడిది....

పట్నాల్లో అయితే ఏ ధర్మప్రభువు కారు చక్రాల కాగ్రహం తెప్పించాల్సి ఉంటుందోనన్న భయంతో ....

ఇంకా కొంతయినా ధర్మమంటూ ఇలాంటి మురికికొంపల్లో మిగిలి వుంటుం దన్న నమ్మకంతో....

ఇంకా భవిష్యత్తేదో ఆశాజనకంగా ఉంటుందన్న ఆత్మ సంతృప్తితో ....

బతికి....బతికి....దిక్కుమాలిన చావు చచ్చినవాడి శవం సార్స్ ఇది !

"బీదరికాన్ని తరిమి.... తరిమి కొడ తాం"అని పలువురు ప్రముఖులు కార్ల లోంచి మైకుల్లో అరిస్తే....అది ఆ రోజు నుంచే జరుగుతు దని జోలి పారేసి ధీమాగా.... హాయిగా .... అభిమానంగా దేశనాయకులను చూస్తూ జోహారు లర్పిం చిన ఒక దరిద్రుడిశవం బాబులూ ఇది....

అయ్యా: మీకు జలుబుచేస్తే(అహం! చేసినట్టనిపిస్తే)....లేక ఊపిరి పీల్చు కోవటంలో ఉక్కిరి బిక్కిరయితే .... రెండు చెమటపొక్కులేస్తే .... ఖరీదైన 'తిండి' తిని 'గర్'న త్రేన్చడానికి బదులు ఓ తుమ్ము తుమ్మితే....డాక్టర్లూ.... రెస్టూ .... పేపరుప్రకటనలూనా?

అయ్యా.... మహానుభావులూ ఒక్క ఒక్కసారి ఇలారండి! ....

ఇదేమిటి?

అయ్యో: అలా గుడ్లప్పగించి చూస్తారేమిటి?

పల్లెటూళ్ళను ఉద్ధరించడానికి కంకణం కట్టుకున్న దేశసేవకులు....

ఊరుకో హాస్పిటల్....

ఊరికోడాక్టర్....అని

ఊరికే లెక్చరు దంచిన మహాశయులు....

అయ్యా: అది తమరేసిన రాయే....!

అరవై రెండులో అనుకుంటాను ....

అదే ఎలక్షనుముందు హాస్పిటల్ భవనానికని తమరుచేసిన శంకుస్థాపనే అది!,

రండి! ఇలా .... ఇంకొద్దిగా ....

ఇది గ్రంధాలయం.

ఏదో వాళ్ళూ....వీళ్ళూ.... మొదట్లో ఇచ్చిన పుస్తకాలు తప్పితే....ఆ తర్వాత పావు సంవత్సరానికీ.... అర్ధ సంవత్సరానికీ....సంవత్సరానికీ .... పుస్తకాలు కొన్నట్టు దాఖలుచేసిన రసీదులు మాత్రం ఉన్నాయిగానీ .... పుస్తకాలెక్కడున్నా యండీ! తమరలా గుడ్లురజేస్తే అర్ధం కుణ్ని నేనేం చెప్పగలను?

పోతే,.... ఇది పంచాయతీ కార్యాలయం .... !

దీని నిధులు .... వసూళ్ళు .... గ్రాంటులూ ....

అదిగో....అలా చూశారూ ?

ఆ రెండంతస్థుల మేడ—

ఆ గోడల్లో ఆ గోడలకేసినరంగుల్లో

ఆ పంచాయితీ ప్రెసిడెంటు దుస్తుల్లో.

వాళ్ళావిడ ఆడపిల్లల మెడల్లో ఇంకా

ఇంకా అనేకరూపాలో ...క్యం అయి పోయాయ్!

అసలే ఏ రోజుపదవినుంచి తప్పుకోవాల్సివస్తుందోనన్న బాధవల్ల ఇటువంటి గొడవలు పట్టించుకోవటానికి తమకు సమయం దొరికేదెలాలెండి?

ఇప్పటికే మీరన్న విషయాలు సమగ్రంగా అవగాహన చేసుకునుంటారనడానికి మీ ముఖంలో కన్పించే మార్పులే స్పష్టం చేస్తున్నాయనుకోండి.

అయినామీరు దీనికోకమిటీ వెయ్యటం ఆ కమిటీని ణీత సమయానికి నివేదికను సమర్పించనందుకు గలకారణాలను వెలికితీయడానికికో త్రిసభ్యకమిటీ దాని చర్యలను కనిపెట్టటానికో ద్విసభ్యకమిటీ ఆపైన ఓ ఏకసభ్య కమిటీ ఇందులో మీ చుట్టపక్కాలకు ఉపకారం చేస్తున్నారనే బాధ మాకేంలేదుగాని అసలు ఏ విషయం పై కమిటీని ఏర్పరిచారో అది మాత్రం అడుగునే ఉండిపోతుందన్న బాధేసార్స్,

తమరేం శ్రమనుకోకపోతే....

ఒక్క నాలుగడుగులు....

ఇది దేశానికి మేధావులనుతయారుచేసి పంపే స్కూలంటారు.

మేం మేధావులంకావేఁటి? ఈస్కూల్లో నదుంకొంటేనే మేధావులవుతారేటి? అని మాత్రం ప్రశ్నించకండి సార్స్.

మీరుతొక్కిన నక్కతోక ఇప్పటివాళ్ళు ఎదిగిన తర్వాత తొక్కడానికి దొరక్కపోవచ్చు.

"మరోనక్కతోకత్రొక్కమప" అని మీరనడం భావ్యంకాదు.

అయ్యా, ఒక్కవిషయం మీరుసావధానంగా వినాలి–క్షమించాలి– ఈ సమయానికి తమరురోజూ మంచినిషాలో కైపులో ఉంటారనితెలిసీ....మిమ్మల్ని బాధ పెడుతున్నందుకు అన్యథా భావించకండి.

తమకడుపునిండగా మిగిలితే ఇతరుల కడుపులు నింపటం కనీసమానవ ధర్మం.

అపార్థం చేసుకోకండి; ఈ కడుపులు నింపటం అనేది నిత్య దినచర్యగా మీరు నింపే కడుపుల్లాటివి కాదు.

తనకే తిండిలేకపోతే యెదుటివాళ్ళకేం పెట్టగలడు?

అయ్యా భావిభారత పౌరులను తీర్చిదిద్దవలసిన 'స్కూల్'టీచర్స్‌కు జీతాలెప్పుడు ఎలా ముడుతున్నాయ్?

అప్పులుచేసుకుని ఆర్నెల్లుతింటే.... యేదోనెల్లో మూణ్ణెల్లజీతాలిస్తే వాళ్ళక మనశ్శాంతి ఏముంటుంది–పిల్లలకు పాఠ లేం చెబుతారు?

మీరు ప్రజాసేవకులు.

ప్రజల్నుంచి వెళ్ళారు.

పీఠం యెక్కారు.

బాగుంది– పెట్టినఖర్చులు రాబట్టుకో టం యెలాఅని పథకాలు వేసుకుంటు కూర్చుంటే.... క్షమించండిసార్స్! నే కొంచెం నోటిదురుసు మనిషిని.

మీ అబ్బాయిలుచూస్తారా వీళ్ళబాగో లు చెప్పండి సార్స్.

అయ్యా ఒక్కసారి అలా చూడం

కొడుకుని వొళ్ళో కూర్చోపెట్టుకు ఆ కన్నతల్లిని చూడండి.

వారంరోజులుగా జ్వరంతో మండిపో తున్న ఆ పసికుంకని చూడండి.

సరైన వైద్యంలేక మృత్యువుతో పోరాడుతున్న కన్నకొడుకును కళ్ళారా చూస్తూ కడుపు తరుక్కుపోయేలా ఏడు స్తున్న ఆ మాతృమూర్తినిచూడండి.

ఏమిటీ....

ప్రక్క ఊళ్ళో మీ శంకుస్థాపనకు సైమయిపోయిందా?ట్రావెలెర్స్ బంగ్లాలో మీ కోసంతెప్పిస్తుంచిన 'వారిజాక్షి' నిట్టూర్పులు మీచెవులకు వెచ్చగా తగుల్తున్నా యని చెప్పుకోలేని మహాశయులారా!

ఒక్కసారి....

మీ పదవుల్ని మరిచి

మరగుండె తీసి....

మనిషిగుండె పెట్టుకుని,

మానవత్వాన్ని పిలకట్టుకు బయటకు లాగి....

ఈ శవాలమీద నడిచే మీ అహంకా రాన్ని ప్రక్కకునెట్టి....

మమత పెంచుకుని,

మనిషి ననిపించుకుని,

ప్లీజ్!

దయుంచి,

సార్స్....

ఒక్కసారి,

బయటకిరండి కొద్దిగా.

దేంబాబులూ! మీ రామరాజ్య పాల నలో ఇన్ని అవకతవకలున్నాయని మీకు తెలీదా, ఇంతమంది దౌర్భాగ్యులున్నారని అప్పుడే మర్చిపోయారా?

ఒకో నిర్భాగ్యుడు ఒక్కో 'యించి' చొప్పున పైకెగదోస్తేనేసార్స్ మీరీగద్దె లెక్కింది.

కాంట్రాక్టర్లను జలగల్లా పట్టుకుని వాళ్ళర క్తాన్ని.... వాళ్ళజేబుల్లో డబ్బును పాంసీసాలోంచి పాలుతాగేసే పాపంత సుళువుగా లాగేసే ప్రబుద్ధులున్నారంటే..

ఉనుమునూ, ఉక్కునూ కూడా ఎల కలు తినేశాయంటే 'ఓకే' అంటూ రైటాఫ్ చేసే పాలనాధికారు లున్నారంటే....

ప్రభుత్వ సామాగ్రిని స్వంతింట్లో తాతలుగడించిన ఆస్తుల్లా ఉపయోగించు కోగల్గుతున్నారంటే....

పుడుగుల్నిదిని కోడి బ్రతుకుతుంటే. కోళ్ళనితిని బ్రతుకుతున్న మనుషుల్ని దిని....

వీళ్ళు పెద్దవాళ్ళుగా చలామణీ అవుతు న్నారంటే....

అయ్యా! యేఅయ్య ఎలావచ్చినా.... మీ పర్సెంటేజీలు మాత్రం మీకు చేరు తూంటే....

దురదేసేవాడికి పిడుగోరే వాడిలా.... ఈ దొంతుపక్ష్మి మీకు దండవేసినాయం దగా... దేశమంతా యెంతో సుభిక్షంగా లేకపోతే... మీర్పా ఇవ్వగలుగాలనేది సమదేశంమీలోలేకపోతేమనస్సాంటూంది సార్స్?

ఓ బుడ్డిగాడు బాంకుబాలెన్స్ పెంచితే,

మరో 'విజ్జి'గాడు వ్యాపారం వెలగబెట్టిస్తున్నాడు.

ఓ 'డింభకుడు' మేడలు కట్టిస్తూంటే,

మరో 'జంబుకుడు' భూములు కొనేస్తున్నాడు.

ఆర్గాలు పరక ఉద్యోగంచేసే ఓ మహానుభావా! రోజుకింత ఖర్చెలా పెడుతున్నావూ, అనిఅడగడానికి దమ్ములెవరికున్నాయ్ సార్స్! మరివాళ్ళుకొట్టి గద్దలకేస్తున్నారు.

కనుక ఓ అయ్యలారా! మహామహులారా!! పదవాగ్రేసర చక్రవర్తులారా,

పదవీ వ్యామోహ పీడితంబున దాని ఆకరణశక్తినుండి విడివడ నిష్టంబులేని ఓ ప్రజాకంటకులారా!!

మీ ముసుగులోనే రాకెట్‌ను పేల్చి, ఆకర్షణ శక్తిని ఛేదించుకుని కొద్దిగా మనుష్యుల్లోకి రండి సార్స్....

పదవుల్నే కాదండీ

రక్షించుకోవటం!

ఆ పదవుల్నిప్పించిన ప్రజల్ని కూడా రక్షించాలి! ఏమంటారు?

Phone No: 73702 (P. P.)

"ఆంధ్ర హాస్పిటల్ సప్లైస్"

డీలర్స్ ఇన్:

సర్జికల్స్ & వెటర్నరీ ఇనస్ట్రుమెంట్స్

బాబు రాజేంద్రప్రసాద్ రోడ్డు,

విజయవాడ-1